# మూగజీవాల పరిరక్షణ అందరి బాధ్యత

## పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నీటి కుండీలు పంపిణీ..



రాజమహేంద్రవరం, నేటి వార్త: అసలే వేసవి కాలం..నీటి కోసం, ఆహారం కోసం అలమటించే మూగ జీవాలకు నీరు, ఆహారం అందించాల్సిన కనీస బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందని పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పంతం కొండలరావు అన్నారు. శుక్రవారం పంతం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నామన వాసు, లలితా నగర్ ఫ్రెండ్స్ సర్కిల్ సహకారంతో నామన ధనరాజు జ్ఞాపకార్థం మూగ జీవాల దాహార్తిని తీర్చేందుకు నీటి కుండీలు పంపిణీ చేశారు. స్థానిక లలితానగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ పంతం కొండలరావు నీటి కుండీలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కొండలరావు మాట్లాడుతూ వేసవి తాపానికి మనమలే అల్లాడిపోతుంటాం, నోరు లేని మూగ జీవాలను ఎవరు పట్టించుకుంటారన్నారు?.. ఈ నేపథ్యంలో వేసవిలో మూగ జీవాల కష్టాలను గుర్తించి 2102లోనే నీటి కుండీల పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. తొలి విడతలో 300 కుండీలను పంపిణీ చేశామన్నారు. నాటి నుంచి ప్రతీ ఏటా నీటి కుండీల పంపిణీని నిర్వహిస్తున్నామన్నారు. అయితే ట్రస్టు పంపిణీ చేసిన నీటి కుండీలను కొంత మంది స్థానికులు సక్రమంగా వినియోగించడం లేదన్న విషయాన్ని గుర్తించామన్నారు. ప్రతీ ఒక్కరూ మూగ జీవాల పట్ల మానవత్వం కనబరిచి, బాధ్యతగా నీటి కుండీల్లో నీళ్ళు పోసి, వాటికి అందుబాటులో ఉంచాలన్నారు. కుండీలను ట్రస్టు లక్ష్యం మేరకు సద్వినియోగం చేయాలని కోరారు. సామాజిక బాధ్యత, మానవత్వంతో నీటి కుండీలను ఏర్పాటు చేయాలనుకునే వారు తమ ట్రస్టును సంప్రదిస్తే ఉచితంగా నీటి కుండీలను అందజేస్తామని కొండలరావు విజ్ఞప్తి చేశారు. మానవులతో పాటు, మూగజీవాలు, చెట్లు కూడా ప్రకృతిలో భాగమన్నారు. సకల జీవరాశుల సమతుల్యత ఉంటేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్న విషయాన్ని గుర్తెరగాలన్నారు. అందుకే మొక్కలు నాటే కార్యక్రమంలో కూడా పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్టు క్రియాశీలకంగా వ్యవహరిస్తోందని చెప్పారు. అయితే ఇటీవల వీధి కుక్కలు పెరిగిపోతున్నాయని, అవి కరుస్తున్నాయన్న ఉద్దేశంతో వాటి పట్ల స్థానికులు కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీధి కుక్కలను చంపకుండా వాటి పట్ల మానవత్వంతో వ్యవహరించాలని కోరారు, వీధి కుక్కలను నియంత్రించేందుకు నగర పాలక సంస్థ వాటికి సంతాన నియంత్రణ ఆపరేషన్లు చేయిస్తోందని, ఇందుకు స్థానికులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వీధి కుక్కలను చేరదీసి, ఆహారం అందిస్తే అవి హాని చేయవని స్పష్టం చేశారు. తమ ట్రస్టు సామాజిక సేవా కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న ఆదిత్య ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు, ప్రోగ్రాం ఆఫీసర్లు జేపీఎస్ నాగేశ్వరరావు, రమాదేవిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. లలితా నగర్ ఫ్రెండ్స్ సర్కిల్ అధ్యక్షుడు నామన వాసు మాట్లాడుతూ పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్టు మానవత్వంతో చేపట్టిన నీటి కుండీల పంపిణీ కార్యక్రమానికి స్థానికులు సహకరించి, ట్రస్టు లక్ష్యాన్ని నెరవేర్చాలని కోరారు. ట్రస్టు కార్యక్రమాల్లో భాగస్వామి అయిన రాజమండ్రి జైన్ సేవా సమితి ప్రతినిధి రాజ్ కఠారియా మాట్లాడుతూ మూగ జీవాలకు నీరందించే నీటి కుండీలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. కుండీలను సద్వినియోగం చేయాలన్నారు. నీటి కుండీల ఉచిత పంపిణీ సందర్భంగా ఆదిత్య ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మూగజీవాలను ప్రేమించండి...మానవత్వాన్ని కాపాడండి అంటూ చేసిన నినాదాలు ఆకట్టుకున్నాయి. అనంతరం స్థానికులు, ఆదిత్య ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వేసవిలో మూగజీవాల దాహార్తిని తీర్చడంపై లలితానగర్ వాసులకు అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, స్థానికులు వేసవి తాపానికి గురికాకుండా ఉండేందుకు సహజ సిద్ధమైన తాటి ముంజులు, పుచ్చకాయ, బొప్పాయి ముక్కలు, గ్లూకోజ్ అందించడం విశేషం. అత్యంత స్ఫూర్తివంతంగా ఉత్సాహంగా సాగిన ఈ కార్యక్రమంలో సందూరి సుబ్బారావు, తాతం శ్రీను, వారాది ఆంజనేయులు, మాజీ కార్పొరేటర్ యనమదల్ల శ్రీనివాస్, టీడీపీ నాయకుడు పెనుగొండ రామకృష్ణ, బిక్కిన రవి, పంతం శ్రీను, పదాల వెంకట్, ఐసీడీఎస్ శ్రీను, జంతు కిరణ్, జంతు ప్రేమికురాలు చిల్లంగి లక్ష్మి, తాతాజీ, నాగార్జున, రెడ్డి, కొమ్మోజు రాధాకృష్ణ, రాంబాబు, 38 ,37, డివిజన్లకు చెందిన మహిళా నాయకులు, 39వ డివిజన్ కు చెందిన ట్రస్టు సభ్యులు, లలితా నగర్ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు, కేబుల్ ఆపరేటర్లు, జంతు ప్రేమికులు పాల్గొన్నారు.

Published, Printed, Owned by **BOTLA SURESH.** Printed at : Andhra nagar, Byp
Place of Publication : HO.NO. 45-3-34, Andhra nagar, Bypass road, 2
Editor : **POKKULURI RAMAMURTHI.** RNI Title

# రక్తదానమే ప్రాణదానం




శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న జేసీ, ఇతర అధికారులు

**వి.ఎల్.పురం(రాజమహేంద్ర వరం), న్యూస్‌టుడే:** రక్తదానంతో ఆపదలో ఉన్న వేరొకరి ప్రాణాలను కాపాడవచ్చని జేసీ చిన్నరాముడు అన్నారు. ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం సందర్భంగా గురువారం కోటిపల్లి బస్టాండ్ వద్దనున్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. తొలుత డీఆర్వో సీతారామమూర్తి ఆధ్వర్యంలో హెన్రీ డునాంట్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించి జేసీ ఇతర అధికారులు పర్యవేక్షించారు. డీఆర్‌డీఏ పీడీ మూర్తి, ఆర్డీవో కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.




రెడ్‌క్రాస్ భవనంలో రక్తదానం చేస్తున్న వాలంటీర్లు

# ఆదిత్య వాలంటీర్ల రక్తదానం

**రాజమహేంద్రవరం సాంస్కృతికం:** రెడ్‌క్రాస్ సొసైటీ వ్యవస్థాపకుడు హెన్రీ డునాంట్ జయంతి సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కోటిపల్లి బస్టాండ్ సమీపంలోని రెడ్‌క్రాస్ భవనంలో జరిగిన కార్యక్రమంలో 63 మంది యూత్ రెడ్‌క్రాస్ వాలంటీర్లు పాల్గొని సేవలందించారన్నారు. ఆదిత్య వాలంటీర్లు 12 మంది రక్తదానం చేశారని డైరెక్టర్ ఎస్.పి.గంగిరెడ్డి తెలిపారు. ఆదిత్య ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జి.వి.ఎస్.నాగేశ్వరరావు 67వ పర్యాయం చేశారన్నారు.

చేసి తరలించారు. నిందితుడిపై నేరం రుజువు కావ ... విన విషయం తెలిసింది.

# రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయం

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్‌): ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు అన్నారు. ఆ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం వరల్డ్ రెడ్ క్రాస్ డే, అంతర్జాతీయ తలసేమియా డే సందర్భంగా కోటిపల్లి బస్టాండ్ వద్ద గల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు రక్తదానంపై అవగాహన ర్యాలీ జరిపారు. తొలుత జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి ఆధ్వర్యంలో హెన్రీ డునాంట్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు ర్యాలీలో పాల్గొని అనంతరం రక్త దానం చేశారు. తొలుత జాయింట్ కలెక్టర్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఆదేవిధంగా జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల రెడ్ క్రాస్ డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్‌వీఎస్ ఎస్ మూర్తి, ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, అర్బన్ తహసీల్దార్ పాపారావు, రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.



రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న జేసీ చిన్నరాముడు



హెన్రీ డూనాంట్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డీఆర్వో సీతారామమూర్తి

రాజమహేంద్రవరం రూరల్‌: అవసరంలో ఉన్న ప్రజలకు రక్షణను హామీ ఇచ్చే శక్తివంతమైన సంస్థ రెడ్ క్రాస్ అని జీపీటీ జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎం.నరసింహారెడ్డి అన్నారు. అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముందుగా రెడ్ క్రాస్ సంస్థ వ్యవస్థాపకుడు హెన్రీ డూనాంట్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రెడ్ క్రాస్ సంస్థ కౌన్సిలర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ మానవత్వాన్ని సజీవంగా ఉంచడానికి రెడ్ క్రాస్ సంస్థ కృషి చేస్తోందన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ స్వామి మాట్లాడుతూ మంచి భావాలను విద్యార్థుల్లో పెంపొందింప చేయడానికి పాఠశాలల్లో రెడ్ క్రాస్ సంస్థ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం 20 మంది హెచ్ఐవీ బాధిత చిన్నారులకు రూ.550 విలువైన పౌష్టికాహారాన్ని పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ పితాని సత్యనారాయణ రాజా, పద్దిరెడ్డి పైడి నాయుడు, హెచ్ఎమ్ కౌన్సిలర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం 18-5-2025
www.viswamvoice.com
ఎడిటోరియల్
విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

## ఆపరేషన్ సిందూర్ దేశ ప్రజలందరికీ

# గర్వకారణమైన విజయం

జాతీయ స్ఫూర్తితో మారుమ్రోగిన నినాదాలు.. ఉత్సాహంగా సాగిన తిరంగ యాత్ర

వీర సైనికుడు మురళి నాయక్ వీర మరణం పట్ల ర్యాలీ సందర్భంగా నివాళులు అర్పించిన ప్రజా ప్రతినిధులు,అధికారులు నగర ప్రజలు

వర్షం కురుస్తున్నా పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని తమ సంఘీభావం తెలిపిన యువత, నగర ప్రజలు, మహిళలు

భారీ జాతీయ జెండాతో ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా ప్రదర్శన

పుష్కర్ ఘాట్ నుంచి ప్రారంభమై.. కోటగుమ్మం సెంటర్, మెయిన్ రోడ్డు మీదుగా కోటిపల్లి బస్టాండ్ వరకు సాగిన ర్యాలీ

దేశానికి ఇబ్బంది వస్తే 140 కోట్ల భారతీయులం ఏకమవుతాం








**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ స్ఫూర్తితో మారుమ్రోగిన నినాదాలు.. ఉత్సాహంగా సాగిన తిరంగ యాత్ర ర్యాలీలో పాల్గొన్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ , ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ,జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు ,రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ , అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి , రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ , కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వరరావు , గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు , రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ,జిల్లా అధికారులు, కూటమి , వివిధ సంఘాల నాయకులు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పహల్గాం ఉగ్రమూకల దాడిలో అసువులు బాసిన భారత పౌరులకు, ఆంధ్రప్రదేశ్ కు చెందిన సైనికులు మురళీ నాయక్ ల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానన్నారు. మనందరం గౌరవంగా భావించే స్త్రీల నుదటన ఉగ్రవాదులు సింధూరాన్ని చెరిపివేస్తే ఆ దుష్ట ముష్కరులపై ఏ రకమైన ప్రతీకారం తీర్చుకుంటామో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసి చూపించారన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ధీరత్వాన్ని మంత్రి దుర్గేష్ కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రస్థావరాలపై దాడి జరిపి భారతదేశ ప్రతిష్టను నెలబెట్టారని తెలిపారు. శాంతి కాముక దేశమైన భారత్ లో భారతీయులు కోరుకునేది శాంతి అన్నారు.కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఉన్న సువిశాల భారతదేశంలో భిన్న జాతులు, భిన్న సంస్కృతులు, భిన్న భాషలు, భిన్న మతాలు, భిన్న కులాలు ఉన్నప్పటికీ మనమంతా భారతీయులమేనని మంత్రి దుర్గేష్ అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం సాధించిన ఏకైక దేశం భారత దేశమన్నారు.తీవ్రవాదులు భారత్ పై దండెత్తితే ఆపరేషన్ సింధూర్ ద్వారా సమాధానం చెప్పిన ప్రధాన మోదీకి, ఆయనకు సహకరించిన జవాన్ లకు సెల్యూట్ అని చెప్పారు. నేడు మనం చేస్తున్న ప్రతి కార్యక్రమం సరిహద్దుల్లో ఉండి పోరాడుతున్న సైనికుల ఆత్మస్థైర్యానికి, ధైర్యానికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దేశ సరిహద్దుల్లో పోరాడుతున్న సైనికులు తామంతా వెన్నంటే ఉంటామని



స్పష్టం చేశారు. ఏపీకి చెందిన పింగళి వెంకయ్య రూపొందించిన మువ్వన్నెల జెండా నీడలో ముందుకు వెళ్తూ భారతమాత ఆశీస్సులతో సైనికులతో కలిసి నడవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. జాతీయ జెండాను చూడగానే ప్రతి ఒక్కరిలో దేశభక్తి, ఉద్వేగం ఉప్పొంగుతాయ ని అందుకే మువ్వన్నెల జెండాను పట్టుకొని తిరంగా ర్యాలీ ద్వారా తామంతా భారతీయులమనే నినాదాన్ని ప్రతిధ్వనించేలా నినదించాలని పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ 2014కి ముందు భారత దేశం మీద, పౌరుల మీద పొరుగుదేశం నుండి వచ్చిన ఉగ్రవాదులు ప్రత్యేకించి ముంబయి, హైదరాబాద్ లోని గోకుల్ చాట్, ఢిల్లీలోని జామా మసీదు మీద పరిపరి విధాల దాడులు చేశారన్నారు. 2014 అనంతరం భారత సైనికుల మీద దాడులు చేసినట్లయితే ఊరుకునే పరిస్థితి లేదని సర్జికల్ స్ట్రైక్, ఆపరేషన్ సింధూర్, త్రివిధ దళాల రూపంలో పొరుగుదేశానికి ప్రధాని మోదీ గట్టి సంకేతాన్ని, సందేశాన్నిచ్చారని తెలిపారు. పెహల్గాంలో అమాయకులైన పౌరులని భార్యా పిల్లల ముందే ఉగ్రవాదులు హతమార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపడుచుల నుదటన ఉన్న సింధూరాన్ని ఉగ్రవాదులు చెరిపివేయడంతో ఆపరేషన్ సింధూర్ తో ప్రధాని నరేంద్ర మోదీ గట్టి సమాధానం చెప్పారని పురందేశ్వరి అన్నారు. ఈ సందర్భంగా తిరంగా ర్యాలీకి తమ సంఘీభావం తెలిపేందుకు వచ్చిన రాజమహేంద్రవరం పుర ప్రజలకు పేరుపేరున కృతజ్ఞతలు చెప్పారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ, సైనికుల వెంట తెలుగు ప్రజలంతా ఉన్నారు... దేశానికి కష్టం వస్తే ప్రజలంతా ఐక్యంగా ఉంటామన్నారు. పహల్గాం దాడికి ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా జవాబిచ్చామని, దేశ సార్వభౌమత్వానికి ఇబ్బంది వస్తే 140 కోట్లమంది ఏకం అవుతామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలోని పుష్కరాల రేవు దగ్గర నుంచి కోటిపల్లి బస్టాండ్ వరకూ నిర్వహించిన తిరంగ యాత్రలో ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తదితరులతో కలిసి పాల్గొన్నారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఈ యాత్ర ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వారితో కలిసి మీడియాతో మాట్లాడారు. సైనికులకు సంఘీభావంగా ఈ యాత్ర చేపట్టడం జరిగిందని, వేలమంది స్వచ్ఛందంగా తరలి వచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉగ్రవాదుల ఆటలు భారత్‌లో సాగబోవన్నారు. దేశ విభజన జరిగినప్పటి నుంచి మనపై అనేక దాడులు జరిగాయని, భారత్ అభివృద్ధి తట్టుకోలేక శత్రుదేశం అనేక దాడులు చేసిందని, భారత్ అభివృద్ధిని చూసి పాకిస్థాన్ అసూయతో రగిలిపోతోందన్నారు. భారత్ అభివృద్ధిని చూసి ఓర్చుకోలేకే పాక్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తోందని, ఈ యాత్ర ద్వారా దేశం కోసం ఒక్కటవుతాం అని ప్రజలంతా స్పష్టం చేశారన్నారు. దేశభక్తి అంటే ఏమిటో వీర జవాన్ మురళీ నాయక్ చేసి చూపించారన్నారు. పహల్గామ్ ఉగ్రవాదుల దాడికి ప్రతిచర్యగా "ఆపరేషన్ సింధూర్" ద్వారా ప్రపంచానికి మన సైనిక శక్తిని తెలియచేసి... ఇది మన సైనికుల వీరత్వానికి, మన దేశ సార్వభౌమాధికారానికి నిదర్శనమని చాటి చెప్పడం జరిగిందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఆపరేషన్ సిందూర్ దేశ ప్రజలందరికీ గర్వకారణమైన విజయం దేశ భద్రతను కాపాడేందుకు త్రివిధ దళాల సంకల్పాన్ని ఈ ఆపరేషన్ పునరుద్ఘాటించిందన్నారు. ఈ అఖండ విజయానికి దేశం మొత్తం సెల్యూట్ చేస్తున్నందున మనమంతా సాయుధ దళాలకు సమిష్టిగా కృతజ్ఞతాభి నందనలు తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు. మన సైనికులకు, దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమర్థన తెలియజేస్తూ.. తిరంగా యాత్ర నిర్వహించి భారత్ సైన్యంతో మేము ఉన్నామనే సంకేతం ఇచ్చేందుకే ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ తిరంగ యాత్రలో అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వేలాది పుర ప్రజలు, ఎన్‌సీసీ క్యాడెట్లు, మాజీ సైనికులు తదితరులు పాల్గొని జాతీయ పతాకాలు చేతపట్టుకుని ముందుకు సాగారు.

# ఇండియన్ యూత్ రెడ్ క్రాస్

# భవనంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్

## 63 మంది ఆదిత్య వాలంటీర్లు రక్త దానా సేవలు

## డాక్టర్ జి.వి.ఎస్ నాగేశ్వరరావు 67వ సారి రక్తదానం చేయడం విశేషం







రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల వాలంటీర్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తూర్పుగోదావరి జిల్లా శాఖ లోని కార్యాలయంలో జరిగిన జాన్ హెన్రీ డు నాంట్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా 63 మంది ఆదిత్య రెడ్ క్రాస్ వాలంటీర్లు, ఇండియన్ రెడ్ క్రాస్ ఆఫీస్ కి వెళ్లి బ్లడ్ డొనేషన్ ర్యాలీ, మరియు బ్లడ్ డొనేషన్ క్యాంపును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ స్థాపకులు జాన్ హెన్రీ డు నాంట్ గురించి, రెడ్ క్రాస్ సంస్థ యొక్క సేవల,లక్ష్యాల గురించి, డాక్టర్ మహాలక్ష్మి అనేక విషయాలను చెప్పారు. ఇది స్వచ్ఛంద సేవా సంస్థ యని,ఏమీ ఆశించకుండా అందరి క్షేమం, సేవా,స్నేహం ను కోరుకుంటుందని తెలిపారు. రెడ్ క్రాస్ సేవల యొక్క పరమార్థం గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు, ఐ.ఏ.ఎస్, ఆర్.డి. ఓ .ఆర్.కృష్ణ నాయక్ ,డి. ఆర్.ఓ.టి. సీతారామమూర్తి, డిఆర్డిఏ పి.డి. ఎన్.వి.ఎస్ ఎస్ మూర్తి, రెడ్ క్రియాశీలక సభ్యురాలు డా.జి.ఎన్.వి.ఏ.బి.ఎస్.. మహాలక్ష్మి, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పాగోటి రాంబాబు, ఎఫ్. ఎస్.ఎస్ సుధాకర్ పట్నాయక్, ఎన్ .ఎస్. ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్స్ డాక్టర్ జివిఎస్ నాగేశ్వరరావు, డాక్టర్ బి హెచ్ వి రమాదేవి, కె .మహేశ్వరి, పోలుకొండ సాయి పాల్గొన్నారు. ఈ బ్లడ్ డొనేషన్ లో డాక్టర్ జి.వి.ఎస్ నాగేశ్వరరావు 67వ సారి రక్తదానం చేయడం విశేషం.ఆదిత్య ఎం . సి.ఏ.కు చెందిన వరద సాయి, చాగంటి జయదీప్ , పెసల గోవర్ధన్ రెడ్డి , ప్రవీణ్ రెడ్డి తదితరులలో 12 మంది ఆదిత్య విద్యార్థులు రక్తదానం చేయడం ఆదిత్య సంస్థకు గర్వకారణం అని డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి సందర్భంగా చెప్పారు!. తల సేమియా చిన్నారులకు రక్త దానం ఇవ్వాలని, రక్తదానం వలన అనేక ప్రాణాలను కాపాడవచ్చని, ఒక అవగాహన ర్యాలీని కోటిపల్లి బస్టాండ్ మీదుగా ఇండియన్ రెడ్ క్రాస్ భవన కార్యాలయం వరకు చేయడం జరిగింది. 1)రక్తదానం చేయండి తలసేమియా చిన్నారులను కాపాడండి! 2)డొనేట్ బ్లడ్ సేవ్ లైఫ్! 3)రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి ! వంటి నినాదాలతో ఆదిత్య వాలంటీర్ల గొంతులు మారుమ్రోగాయి. అనంతరం వాలంటీర్లకు మజ్జిగ ,మిఠాయిలు, చల్లని పానీయాలు వంటివి పంచడం జరిగింది. ఎన్ఎస్ఎస్ లోనే దాకా యూత్ రెడ్ క్రాస్ లో కూడా తమ వాలంటీర్లు అనేక కార్యక్రమాలు చేస్తుండడం తమకు గర్వకారణమని చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి , ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ సుగుణారెడ్డి , ప్రిన్సిపాల్స్ సిహెచ్ ఫణి కుమార్,ఎస్.కె.ఎన్.రెహమాన్, చంద్రశేఖర్, రామకృష్ణ తదితరులు వాలంటీర్లను అభినందించారు.

turpugodhuli@gmail.com

# తూర్పు గోధూళి

THE LATEST CIRCULATED TELUGU DAILY



## గోదావరి తీరం

# తిరంగా... సంఘీభావం!!!

- వీర సైనికుడు మురళి నాయక్ వీర మరణం పట్ల ర్యాలీ సందర్భంగా నివాళులు అర్పించిన ప్రజా ప్రతినిధులు, అధికారులు నగర ప్రజలు
- వర్షం కురుస్తున్నా పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని తమ సంఘీభావం తెలియ చేసిన యువత, నగర ప్రజలు, మహిళలు
- భారీ జాతీయ జెండాతో ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా ప్రదర్శన
- దేశానికి ఇబ్బంది వస్తే 140 కోట్ల భారతీయులం ఏకమవుతాం

రాజమహేంద్రవరం, గోధూళి, మే 17 : ర్యాలీలో పాల్గొన్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేశ్ , ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు , జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు , రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ , అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి , రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ , కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వరరావు , గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు , రుడా ఛైర్మన్ శ్రీ బొడ్డు వెంకటరమణ చౌదరి , జిల్లా అధికారులు, కూటమి , వివిధ సంఘాల నాయకులు, నగర ప్రజలు ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పహల్గాం ఉగ్రమూకల దాడిలో అసువులు బాసిన భారత పౌరులకు, ఆంధ్రప్రదేశ్ కు చెందిన సైనికులు మురళీ నాయక్ ల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానన్నారు. మనందరం గౌరవంగా భావించే స్త్రీల నుదటన ఉగ్రవాదులు సింధూరాన్ని చెరిపివేస్తే ఆ దుష్ట ముష్కరులపై ఏ రకమైన ప్రతీకారం తీర్చుకుంటామో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసి చూపించారన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ధీరత్వాన్ని మంత్రి దుర్గేష్ కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ, సైనికుల వెంట తెలుగు ప్రజలంతా ఉన్నారు... దేశానికి కష్టం వస్తే ప్రజలంతా ఐక్యంగా ఉంటామన్నారు. పహల్గాం దాడికి ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా జవాబిచ్చామని, దేశ సార్వభౌమత్వానికి ఇబ్బంది తరువాయి 3వ పేజీలో








## గోదారి తీరం... తిరంగా.. సంఘీభావం!!

(మొదటి పేజీ తరువాయి) వస్తే 140 కోట్లమంది ఏకం అవుతామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలోని పుష్కరాల రేవు దగ్గర నుంచి కోటిపల్లి బస్టాండ్ వరకూ నిర్వహించిన తిరంగ యాత్రలో ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తదితరులతో కలిసి పాల్గొన్నారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఈ యాత్ర ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వారితో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ తిరంగ యాత్రలో అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వేలాది పుర ప్రజలు, ఎన్‌సీసీ క్యాడెట్లు, మాజీ సైనికులు తదితరులు పాల్గొని జాతీయ పతాకాలు చేతపట్టుకుని ముందుకు సాగారు.

# ఉత్సాహంగా తిరంగా యాత్ర

## పుష్కర్ ఘాట్ నుంచి కోటిపల్లి బస్టాండ్ వరకు సాగిన ర్యాలీ



















రాజమహేంద్రవరం, మే17(తెలుగు విజేత): దేశానికి ఇబ్బంది వస్తే 140 కోట్ల భారతీయులం ఏకమవుతామని రాష్ట్ర రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రమూకల దాడిలో అసువులు బాసిన భారత పౌరులకు, ఆంధ్రప్రదేశ్ కు చెందిన సైనికులు మురళీ నాయక్ ల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానన్నారు. అందరూ గౌరవంగా భావించే స్త్రీల నుదుటన ఉగ్రవాదులు సింధూరాన్ని చెరిపివేస్తే ఆ దుష్ట ముష్కరులపై ఏ రకమైన ప్రతీకారం తీర్చుకుంటామో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసి చూపించారన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ధైర్యాన్ని మంత్రి దుర్గేష్ కొనియాడారు. జాతీయ సమైక్యతను చాటుతూ స్థానిక పుష్కరఘాట్ నుండి కోటగుమ్మం సెంటర్, మెయిన్‌రోడ్ మీదుగా కోటిపల్లి బస్టాండ్ వరకూ తిరంగా ర్యాలి నిర్వహించారు. ఈ ర్యాలిలో మంత్రి దుర్గేష్‌తో పాటు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు , జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు), నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణ, ముప్పిడి వేంకటేశ్వరరావు, మద్దిపాటి వెంకటరాజు , రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి , జిల్లా అధికారులు, ఎన్డీయే కూటమి , వివిధ సంఘాల నాయకులు, నగర ప్రజలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రస్థావరాలపై దాడి జరిపి భారతదేశ ప్రతిష్టను నిలబెట్టారని తెలిపారు. శాంతి కాముక దేశమైన భారత్ లో భారతీయులు కోరుకునేది శాంతి అన్నారు.కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఉన్న సువిశాల భారతదేశంలో భిన్న జాతులు, భిన్న సంస్కృతులు, భిన్న భాషలు, భిన్న మతాలు, భిన్న కులాలు ఉన్నప్పటికీ అందరూభారతీయులమేనని మంత్రి దుర్గేష్ తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వం సాధించిన ఏకైక దేశం భారత దేశమన్నారు. దేశసమైక్యతను చాటే ప్రతి కార్యక్రమం సరిహద్దుల్లో ఉండి పోరాడుతున్న సైనికుల ఆత్మస్థైర్యానికి, ధైర్యానికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దేశ సరిహద్దుల్లో పోరాడుతున్న సైనికులు తామంతా వెన్నంటే ఉంటామని స్పష్టం చేశారు. ఏపీకి చెందిన పింగళి వెంకయ్య రూపొందించిన మువ్వన్నెల జెండా నీడలో ముందుకు వెళ్తా భారతమాత ఆశీస్సులతో సైనికులతో కలిసి నడవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. జాతీయ జెండాను చూడగానే ప్రతి ఒక్కరిలో దేశభక్తి, ఉద్వేగం ఉప్పొంగుతాయని అందుకే మువ్వన్నెల జెండాను పట్టుకొని తిరంగా ర్యాలీ ద్వారా తామంతా భారతీయులమనే నినాదాన్ని ప్రతిధ్వనించేలా నినదించాలని పిలుపునిచ్చారు.

ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ 2014కి ముందు భారత దేశం మీద, పౌరుల మీద పొరుగుదేశం నుండి వచ్చిన ఉగ్రవాదులు ప్రత్యేకించి ముంబయి, హైదరాబాద్ లోని గోకుల్ చాట్, ఢిల్లీలోని జామా మసీదు మీద పలుపలు విధాల దాడులు చేశారన్నారు. 2014 అనంతరం భారత సైనికుల మీద దాడులు చేసినట్లయితే ఊరుకునే పరిస్థితి లేదని సర్జికల్ స్ట్రైక్, ఆపరేషన్ సింధూర్, త్రివిధ దళాల రూపంలో పొరుగుదేశానికి ప్రధాని మోదీ గట్టి సంకేతాన్ని, సందేశాన్నిచ్చారని తెలిపారు. పహల్గాంలో అమాయకులైన పౌరులని భార్యా పిల్లల ముందే ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపడుచుల నుదుటన ఉన్న సింధూరాన్ని ఉగ్రవాదులు చెరిపివేయడంతో ఆపరేషన్ సింధూర్‌తో ప్రధాని నరేంద్ర మోదీ గట్టి సమాధానం చెప్పారని పురందేశ్వరి అన్నారు. ఈ

ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ, సైనికుల వెంట తెలుగు ప్రజలంతా ఉన్నారని, దేశానికి కష్టం వస్తే ప్రజలంతా ఐక్యంగా ఉంటామన్నారు. పహల్గాం దాడికి ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా జవాబిచ్చామని, దేశ సార్వభౌమత్వానికి ఇబ్బంది వస్తే 140 కోట్లమంది ఏకం అవుతామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. వర్షంలో సైతం ఈ యాత్ర ఉత్సాహంగా సాగింది.

తూర్పు గోధూళి

turpugodhuli@gmail.com

THE LATEST CIRCULATED TELUGU DAILY


# గోదావరి తీరం




# తిరంగా... సంఘీభావం!!!

- వీర సైనికుడు మురళి నాయక్ వీర మరణం పట్ల ర్యాలీ సందర్భంగా నివాళులు అర్పించిన ప్రజా ప్రతినిధులు, అధికారులు నగర ప్రజలు
- వర్షం కురుస్తున్నా పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని తమ సంఘీభావం తెలియ చేసిన యువత, నగర ప్రజలు, మహిళలు
- భారీ జాతీయ జెండాతో ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా ప్రదర్శన
- దేశానికి ఇబ్బంది వస్తే 140 కోట్ల భారతీయులం ఏకమవుతాం

రాజమహేంద్రవరం, గోధూళి, మే 17 : ర్యాలీలో పాల్గొన్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేశ్ , ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు , జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు , రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ , అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి , రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ , కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వరరావు , గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు , రుడా ఛైర్మన్ శ్రీ బొడ్డు వెంకటరమణ చౌదరి , జిల్లా అధికారులు, కూటమి , వివిధ సంఘాల నాయకులు, నగర ప్రజలు ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పహల్గాం ఉగ్రమూకల దాడిలో అసువులు బాసిన భారత పౌరులకు, ఆంధ్రప్రదేశ్ కు చెందిన సైనికులు మురళీ నాయక్ ల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానన్నారు. మనందరం గౌరవంగా భావించే స్త్రీల నుదటన ఉగ్రవాదులు సింధూరాన్ని చెరిపివేస్తే ఆ దుష్ట ముష్కరులపై ఏ రకమైన ప్రతీకారం తీర్చుకుంటామో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసి చూపించారన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ధీరత్వాన్ని మంత్రి దుర్గేష్ కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ, సైనికుల వెంట తెలుగు ప్రజలంతా ఉన్నారు... దేశానికి కష్టం వస్తే ప్రజలంతా ఐక్యంగా ఉంటామన్నారు. పహల్గాం దాడికి ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా జవాబిచ్చామని, దేశ సార్వభౌమత్వానికి ఇబ్బంది

తరువాయి 3వ పేజీలో








## గోదారి తీరం... తిరంగా.. సంఘీభావం!!

(మొదటి పేజీ తరువాయి) వస్తే 140 కోట్లమంది ఏకం అవుతామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలోని పుష్కరాల రేవు దగ్గర నుంచి కోటిపల్లి బస్టాండ్ వరకూ నిర్వహించిన తిరంగ యాత్రలో ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తదితరులతో కలిసి పాల్గొన్నారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఈ యాత్ర ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వారితో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ తిరంగ యాత్రలో అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వేలాది పుర ప్రజలు, ఎన్‌సీసీ క్యాడెట్లు, మాజీ సైనికులు తదితరులు పాల్గొని జాతీయ పతాకాలు చేతపట్టుకుని ముందుకు సాగారు.

# తిరంగా యాత్ర "ర్యాలీ లో పాల్గొన్న ఆదిత్య ఎన్.ఎస్.ఎస & యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు!



రాజమహేంద్రవరం స్థానిక ఆదిత్య మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు 60 మంది 17బి5బి25 సాయంత్రం 4 బి00 గంటలకు. పుష్కర ఘాట్ శివుని బొమ్మ దగ్గర నుండి కోటిపల్లి బస్టాండ్ వరకూ "తిరంగా యాత్ర" లో దేశభక్తితో ర్యాలీలో పాల్గొని పలు నినాదాలతో జాతీయ జెండాలతో ఉత్సాహంగా జోరున వర్షంలో సైతం రాజమహేంద్రవరం లోని ప్రముఖులు. ఎం.పీ పురందేశ్వరి, మంత్రి కందుల దుర్గేష్ , ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, బిజెపి నాయకుడు సోము వీర్రాజు, ఇంకా అనేక రాజ కీయ ప్రముఖులతో కలిసి ర్యాలీలో పాల్గొని చూపర్లను ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లను ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావు డాక్టర్ బి హెచ్ వి రమాదేవి , కె .మహేశ్వరి, పోలుకొండ సాయి లు పర్యవేక్షించారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ల ప్రిన్సిపాల్స్ . తమ వాలంటీర్లు భారతదేశపు .సైనిక వీరుల చారిత్రాత్మకమైన విజయానికి సంకేతంగా







ఈ ర్యాలీలో దేశభక్తితో పాల్గొన్నందుకు సమర యోధులకు నివాళి గా భావిస్తూ దేశం కోసం సైన్యం సైన్యం కోసం మనం చిత్తశుద్ధితో నడవాలని తెలిపారు. ఆపరేషన్ సింధూరం విజయానికి భరతమాతకు జేజేలు పలుకుతూ అది ఇచ్చే విద్యా సంస్థ డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి పిలుపునిచ్చారు.

# తిరంగా యాత్ర "ర్యాలీలో పాల్గొన్న ఆదిత్య వాలంటీర్లు!




రాజమహేంద్ర వరం, గోధూళి, మే 17 : స్థానిక ఆదిత్య మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు 60 మంది 17బి5బి25 సాయంత్రం 4 బి00 గంటలకు.పుష్కర ఘాట్ శివుని బొమ్మ దగ్గర నుండి కోటిపల్లి బస్టాండ్ వరకూ లి"తిరంగా యాత్ర"లి లో దేశభక్తితో ర్యాలీలో పాల్గొని పలు నినాదాలతో జాతీయ జెండాలతో ఉత్సాహంగా జోరున వర్షంలో సైతం రాజమహేంద్రవరం లోని ప్రముఖులు. ఎం.పీ పురందేశ్వరి, మంత్రి కందుల దుర్గేష్ , ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, బిజెపి నాయకుడు సోము వీర్రాజు, ఇంకా అనేక రాజ కీయ ప్రముఖులతో కలిసి ర్యాలీలో పాల్గొని చూపర్లను ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లను ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావు డాక్టర్ బి హెచ్ వి రమాదేవి , కె .మహేశ్వరి, పోలుకొండ సాయి లు పర్యవేక్షించారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ల ప్రిన్సిపాల్స్ . తమ వాలంటీర్లు భారతదేశపు .సైనిక వీరుల చారిత్రాత్మకమైన విజయానికి సంకేతంగా ఈ ర్యాలీలో దేశభక్తితో పాల్గొన్నందుకు సమర యోధులకు నివాళి గా భావిస్తూ దేశం కోసం సైన్యం సైన్యం కోసం మనం చిత్తశుద్ధితో నడవాలని తెలిపారు. ఆపరేషన్ సింధూరం విజయానికి భరతమాతకు జేజేలు పలుకుతూ అది ఇచ్చే విద్యా సంస్థ డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి పిలుపునిచ్చారు.